# ఇండియన్ పాలిటీ

## స్థానిక ప్రభుత్వాలు

1. స్థానిక ప్రభుత్వ సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరికి మించి సంతానం ఉండకూడదనే నిబంధనను విధించిన మొదటి రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) ఆంధ్రప్రదేశ్ సి) కర్ణాటక డి) హరియాణా

2. 'పంచాయతీరాజ్' అనేది కింది ఏ అంశాన్ని తెలియజేస్తుంది?
ఎ) పరిపాలన బి) స్థానిక ప్రభుత్వాలు
సి) గ్రామీణ స్థానిక ప్రభుత్వాలు డి) పంచాయతీ

3. స్థానిక ప్రభుత్వాలకు విధులను కేటాయించేది?
ఎ) కేంద్ర ప్రభుత్వం బి) రాష్ట్ర ప్రభుత్వం సి) రాజ్యాంగం డి) ఎ, బి సరైనవి

4. స్థానిక ప్రభుత్వాలకు నిధులను కేటాయించేది?
ఎ) కేంద్ర ప్రభుత్వం బి) రాష్ట్ర ప్రభుత్వం సి) అంతర్జాతీయ ద్రవ్యనిధి డి) ఎ, బి సరైనవి

5. రాష్ట్ర జాబితాలో స్థానిక ప్రభుత్వాన్ని VIIవ షెడ్యూల్‌లో ఎన్నో అంశంగా చేర్చారు?
ఎ) 5వ అంశం బి) 29వ అంశం సి) 18వ అంశం డి) 11వ అంశం

6. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచనల ప్రకారం పరోక్ష ఎన్నికలు జరిగే స్థానిక ప్రభుత్వం లేదా ప్రభుత్వాలు?
1) జిల్లా పరిషత్ 2) పంచాయతీ సమితి 3) గ్రామపంచాయతీ
ఎ) 1 మాత్రమే సరైంది బి) 1, 2 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు

7. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచనల ప్రకారం 'సలహా, సమన్వయం, పర్యవేక్షణ' బాధ్యతలు ఉన్న సంస్థ?
ఎ) జిల్లా పరిషత్ బి) పంచాయతీ సమితి సి) గ్రామపంచాయతీ డి) ఎ, బి సరైనవి

8. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచనల ప్రకారం పంచాయతీ సమితి కింది ఏ విభాగంగా వ్యవహరిస్తుంది?
ఎ) పర్యవేక్షణ బి) సలహా విభాగం సి) సమన్వయం డి) కార్యనిర్వహణ

9. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచనలను జాతీయాభివృద్ధి మండలి ఎప్పుడు ఆమోదించింది?
ఎ) 1957 డిసెంబరు బి) 1958 జనవరి సి) 1957 అక్టోబరు డి) 1958 అక్టోబరు

10. 1959 లో పంచాయతీరాజ్ వ్యవస్థను అమలు చేసిన మొదటి రాష్ట్రం రాజస్థాన్. అయితే ఆ రాష్ట్రం ఎన్ని అంచెల విధానాన్ని అమలు చేసింది?
ఎ) మూడు బి) నాలుగు సి) రెండు డి) ఏదీకాదు

11. నాలుగు అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను అమలు చేసిన రాష్ట్రం?
ఎ) పశ్చిమ్ బంగ బి) ఆంధ్రప్రదేశ్ సి) తమిళనాడు డి) నాగాలాండ్

12. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచనల ప్రకారం 1959 లో స్థానిక ప్రభుత్వాలను ఏర్పరచిన రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రణాళిక, అభివృద్ధికి దేన్ని 'యూనిట్'గా పరిగణించారు?
ఎ) జిల్లా బి) బ్లాక్ సి) గ్రామం డి) ఎ, బి, సి సరైనవి

**13.** పంచాయతీరాజ్ సంస్థలపై నియమించిన కమిటీ?

1) అశోక్ మెహతా కమిటీ
2) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ

ఎ) 1, 2 సరైనవి
బి) 1 మాత్రమే సరైంది
సి) 2 మాత్రమే సరైంది
డి) 1, 2 సరైనవి కావు

**14.** రాష్ట్ర మంత్రివర్గంలో పంచాయతీరాజ్ సంస్థల వ్యవహారాలకు ఒక మంత్రిని నియమించాలని సూచించిన కమిటీ?

ఎ) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ
బి) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ
సి) అశోక్ మెహతా కమిటీ
డి) దంత్‌వాలా కమిటీ

**15.** అశోక్ మెహతా కమిటీ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు కొన్ని స్థానాలు రిజర్వ్ చేయాలని సూచించింది. అయితే ఎంత శాతం రిజర్వ్ చేయాలనేది కింది ఏ అంశం ఆధారంగా ఉండాలని పేర్కొంది?

ఎ) ఆర్థికాభివృద్ధి
బి) విద్య
సి) జనాభా
డి) సామాజిక వెనుకబాటు

**16.** రాజ్యాంగంలోని IXవ భాగానికి సంబంధించి కిందివాటిలో సరికానిది?

ఎ) న్యాయ అర్హమైంది
బి) రాష్ట్రాలకు పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పరచాల్సిన రాజ్యాంగ బాధ్యత ఏర్పడింది
సి) పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ హోదా
డి) పంచాయతీరాజ్ సంస్థలపై రాష్ట్రాలకు నియంత్రణాధికారం లేదు

**17.** పంచాయతీరాజ్ సంస్థలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఇష్టాయిష్టాలపై ఆధారపడిన అంశం?

ఎ) గ్రామసభ ఏర్పాటు
బి) మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం
సి) రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు
డి) వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు

**18.** భారత ప్రజాస్వామ్యం "ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం" నుంచి "భాగస్వామ్య ప్రజాస్వామ్యానికి" మారడానికి అవకాశం కల్పించిన రాజ్యాంగ సవరణ చట్టం లేదా చట్టాలు?

1) 42వ రాజ్యాంగ సవరణ చట్టం
2) 44వ రాజ్యాంగ సవరణ చట్టం
3) 73వ సవరణ చట్టం
4) 74వ రాజ్యాంగ సవరణ చట్టం

ఎ) 1, 2
బి) 3, 4
సి) 3 మాత్రమే సరైంది
డి) 4 మాత్రమే సరైంది

**19.** పంచాయతీరాజ్ వ్యవస్థకు మూలస్తంభం లాంటిది?

ఎ) గ్రామసభ
బి) గ్రామపంచాయతీ
సి) గ్రామ సర్పంచ్
డి) పంచాయతీ కార్యదర్శి

**20.** కేంద్రపాలిత ప్రాంతాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన నిబంధన?

ఎ) 243 A
బి) 243 D
సి) 243 G
డి) 243 L

**21.** పట్టణ ప్రాంతాల స్థానిక ప్రభుత్వాలతో సంబంధం ఉన్న కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ లేదా శాఖలు?

1) పట్టణాభివృద్ధిశాఖ
2) రక్షణ శాఖ
3) హోంశాఖ
4) పరిశ్రమలశాఖ

ఎ) 2, 3 సరైనవి
బి) 1, 3 సరైనవి
సి) 1, 2, 4 సరైనవి
డి) 1, 2, 3 సరైనవి

**22.** బ్రిటిష్ పాలనా కాలంలో కేంద్రం కంటోన్మెంట్ చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించింది?

ఎ) 1942 బి) 1924 సి) 1935 డి) 1927

**23.** 74వ రాజ్యాంగ సవరణ చట్టం అమల్లోకి వచ్చిన రోజు?

ఎ) 1993, జూన్ 1 బి) 1993, ఏప్రిల్ 24 సి) 1994, అక్టోబరు 2 డి) 1994, జనవరి 26

**24.** కేంద్రపాలిత ప్రాంతంలో ఒక నగరాన్ని మున్సిపల్ కార్పొరేషన్‌గా ప్రకటించేది?

ఎ) భారత పార్లమెంట్ చట్టం బి) రాష్ట్రపతి

సి) లెఫ్టినెంట్ గవర్నర్ డి) ప్రధానమంత్రి

**25.** నగరపాలక సంస్థలోని నగరపాలక మండలి, స్థాయీ సంఘాలు తీసుకున్న నిర్ణయాలను అమలు చేయాల్సిన బాధ్యత ఎవరిది?

ఎ) మేయర్ బి) కమిషనర్

సి) డిప్యూటీ మేయర్ డి) స్థాయీ సంఘం అధ్యక్షులు

**26.** కిందివాటిలో "నోటిఫైడ్ ఏరియా కమిటీ"లకు సంబంధించి సరికానిది?

ఎ) వీటిని రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా ఏర్పరుస్తుంది.

బి) నోటిఫైడ్ ఏరియా కమిటీ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది.

సి) మున్సిపాలిటీలకు ఉన్న అధికారాలతో సమాన అధికారాలు నోటిఫైడ్ ఏరియా కమిటీలకు ఉంటాయి.

డి) అన్నీ సరైనవి

**27.** టౌన్ ఏరియా కమిటీలను పంచాయతీరాజ్ సంస్థల్లో కలిపేయాలని సూచించిన కమిటీ?

ఎ) హనుమంతరావు కమిటీ బి) ఎ.పి. జైన్ కమిటీ

సి) దంత్‌వాలా కమిటీ డి) జి.వి.కె. రావు కమిటీ

**28.** కంటోన్మెంట్ బోర్డులను ఎన్ని రకాలుగా విభజించారు?

ఎ) 4 బి) 5 సి) 2 డి) 3

**29.** కంటోన్మెంట్ బోర్డుకు నియమితులైన సభ్యుల పదవీకాలం?

ఎ) 5 సంవత్సరాలు బి) 4 సంవత్సరాలు సి) 3 సంవత్సరాలు డి) 2 సంవత్సరాలు

**30.** కంటోన్మెంట్ కార్యనిర్వహణాధికారిని నియమించేది?

ఎ) కేంద్ర హోంశాఖ మంత్రి బి) ప్రధానమంత్రి

సి) లెఫ్టినెంట్ గవర్నర్ డి) రాష్ట్రపతి

**31.** కంటోన్మెంట్ కార్యనిర్వహణాధికారికి సంబంధించి సరైంది?

ఎ) అఖిల భారత సర్వీస్ ఉద్యోగి (IAS)

బి) కేంద్ర సర్వీసుకు చెందినవారు

సి) ఆ రాష్ట్రంలోని గ్రూప్ 1 తరగతికి చెందినవారు

డి) కేంద్రపాలిత ప్రాంత సర్వీసుకు చెందినవారు

**32.** 'సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్' అనే సంస్థను రాజ్యాంగంలోని 263వ నిబంధన ప్రకారం ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

ఎ) 1993 బి) 1994 సి) 1954 డి) 1952

**33.** జిల్లా కలెక్టర్ రాష్ట్ర పరిపాలనలో కింది ఏ శాఖకు చెందుతారు?

ఎ) రెవెన్యూశాఖ
బి) ఆర్థికశాఖ
సి) హోంశాఖ
డి) సాధారణ పరిపాలనా విభాగం

**34.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలను స్వేచ్ఛగా, సమర్థంగా జరపడానికి కావాల్సిన ఏర్పాట్లను కింది ఏ నిబంధనలో పొందుపరచింది?

ఎ) 243
బి) 243 G
సి) 243 K
డి) 243 O

**35.** పరోక్ష పద్ధతిలో ఎన్నికయ్యేది?

ఎ) గ్రామపంచాయతీ సర్పంచ్
బి) మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుడు
సి) జిల్లా పరిషత్ ఛైర్మన్
డి) జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి

**36.** పంచాయతీ సంస్థలకు పన్నులు విధించే అధికారం కల్పించేది, అలాగే విధానం, పరిధిని నిర్ణయించేది?

ఎ) భారత పార్లమెంట్
బి) రాష్ట్ర శాసనసభ
సి) జిల్లా పరిషత్ ఛైర్మన్
డి) రాష్ట్ర గవర్నర్

**37.** రాజ్యాంగం ప్రకారం పంచాయతీ సంస్థలకు పోటీచేసే అభ్యర్థులకు కింది ఏ సంస్థకు పోటీ చేసే అభ్యర్థులతో సమానమైన అర్హతలు ఉండాలి?

ఎ) లోక్‌సభ
బి) రాజ్యసభ
సి) రాష్ట్ర విధానసభ
డి) రాష్ట్ర విధానమండలి

**38.** మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడం అనేది, రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు అనే విధానానికి వ్యతిరేకం కాదని సుప్రీంకోర్టు కింది ఏ కేసులో స్పష్టం చేసింది?

ఎ) సాఫేర్ అహ్మద్ Vs ఉత్తర్ ప్రదేశ్ (1955) కేసు
బి) అబ్దుల్ అజీజ్ అసాద్ Vs ఆంధ్రప్రదేశ్ (2005) కేసు
సి) ఎ.వి.ఎస్. నరసింహారావు Vs ఆంధ్రప్రదేశ్ (1970) కేసు
డి) ఇందిరా సహానీ Vs యూనియన్ ఆఫ్ ఇండియా (1992) కేసు

**39.** పురపాలక సంస్థలు తప్పనిసరిగా నిర్వర్తించాల్సిన విధి కానిది?

ఎ) జనన, మరణాల నమోదు
బి) రోడ్లను నిర్మించడం
సి) ఆరోగ్యం, పారిశుద్ధ్య నిర్వహణ
డి) మహిళా సంక్షేమం కోసం ప్రసూతి కేంద్రాల ఏర్పాటు

**40.** "ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్స్" సంస్థ ఏ నగరంలో ఉంది?

ఎ) ముంబయి
బి) హైదరాబాద్
సి) న్యూదిల్లీ
డి) గువాహటి

### జవాబులు

**1–ఎ; 2–సి; 3–బి; 4–డి; 5–ఎ; 6–బి; 7–ఎ; 8–డి; 9–బి; 10–ఎ; 11–ఎ; 12–బి; 13–బి; 14–సి; 15–సి; 16–డి; 17–డి; 18–బి; 19–ఎ; 20–డి; 21–డి; 22–బి; 23–ఎ; 24–ఎ; 25–బి; 26–ఎ; 27–బి; 28–డి; 29–సి; 30–డి; 31–బి; 32–సి; 33–డి; 34–సి; 35–సి; 36–బి; 37–సి; 38–బి; 39–డి; 40–ఎ.**

**రచయిత: డాక్టర్ ఎం. భాస్కర రాజు**